18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 20 జనవరి 2025 | పేజీలు 10

## డామిట్.. డీసిటీఓ దారిదోపిడి అడ్డం తిరిగింది..



### కాసుల కక్కుర్తితో అక్రమవసూళ్లకు పాల్పడుతున్న సుబ్బరాయుడు

- అనంతపురంలో విధులు... పరిధికాని చోట అక్రమ వసూలు...
- అనధికార వాహనంలో బంధువులతో కలిసి వసూళ్ల పర్వం
- వాహనదారులు అడ్డం తిరగడంతో బుకాయించే ప్రయత్నం...

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఈయన పేరెన్నికగన్న కమర్షియల్ టాక్స్ అనంతపురం డివిజన్ స్థాయి అధికారి. అయితే ఏముంది గర్వకారణం సమస్తం కాసుల కక్కుర్తి తో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన వైనం సర్వత్రా చర్చనీయాంసమైంది. వేలకు వేలు జీతాలు తీసుకుంటున్న ఈ అధికారికి ప్రభుత్వమిస్తున్న వేతనం అంతగా రుచించడం లేదో ఏమో కానీ

04

## విద్యుత్ శాఖలో అర్ధశత కోటీశ్వరుడు!

### సాధారణ ఉద్యోగిగా చేరి లంచావతారం ఎత్తిన తిమింగలం..

అనంతపురం జిల్లా విద్యుత్ శాఖ అవినీతికి అడ్డాగా మారింది. ఈ కార్యాలయంలో ఏ పని జరగాలన్న కాసుల కురిపించాల్సిందే అన్నది నిష్ఠూర సత్యం. మరి ముఖ్యంగా పై స్థాయిలో ఉన్న అధికారులు చేస్తున్న అవినీతి అక్రమాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సొంత శాఖ ఉద్యోగులనే లంచాల రూపంలో మింగేసే తిమింగలం గా ఎస్ఏఓ అధికారి వ్యవహరిస్తున్న తీరు విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. అసలు విషయానికొస్తే.. అనంతపురం విద్యుత్ శాఖలో ప్రస్తుతం ఎస్ ఏ ఓ గా పనిచేస్తున్న ఆ అధికారి సాధారణ ఉద్యోగిగా విధుల్లో చేరి ఇప్పుడు దాదాపు అర్ధశత కోటీశ్వరుడు గా ఎలా మారాడు అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే ఈ అధికారిపై సొంత శాఖ ఉద్యోగులే అనేకమార్లు ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారుల ఉదాసీనత వల్ల ఈ సీనియర్ అకౌంట్ ఆఫీసర్ మరింత చెలరేగిపోతున్నాడని విద్యుత్ శాఖ ఉద్యోగుల ఆవేదన.

అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి




**ప్రతి బిల్లుకి 15 శాతం కమీషన్ ఇవ్వాల్సిందే..**

- పర్సెంటేజీలు లేనిదే ఫైల్ ముందుకు కదలదు...
- ఏఎస్ఓ బాలాజీ అంటే ఆమ్యామ్యాలకు కేరాఫ్...
- క్యాస్ట్ ఫీలింగ్‌తో కిందిస్థాయి సిబ్బందికి వేధింపులు...
- ఏసీబీ అధికారులు విచారణ చేస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి...

03


పర్సంటేజ్ బా.. జీ పేటెంట్..
రూ.లక్ష కొట్టు ట్రాన్స్ఫర్ పట్టు.. ఇది అతని విధానం...
ప్రతి బిల్లుకి కమీషన్.. అవినీతి అక్రమాలపై గతంలోనే ఆరోపణలు...
తిరుపతి కేంద్ర కార్యాలయ అధికారుల విచారణతో కాళ్లబేరానికి దిగిన వైనం...
నేడు అర్ధ కోటీశ్వరుడిగా చలామణి...
విద్యుత్ శాఖ ఎస్ఏఓ గుట్టురట్టుపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు గప్‌చుప్
అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా విద్యుత్ శాఖలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. ఇటీవల కొందరు అధికారుల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమయ్యాయి. తాజాగా ఇదే కోవలోనే అనంతపురం విద్యుత్ శాఖ ఏఎస్ఓ గా పనిచేస్తున్న అధికారి అవినీతి గుట్టురట్టుపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు గప్‌చుప్ గా ఉండడం మరిన్ని విమర్శలకు తావిస్తోంది. అసలు విషయానికొస్తే... ప్రస్తుతం అనంతపురం గణాంకాల అధికారి ఏవో ఎక్స్పెండిచర్ అనంతపురం సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తున్నప్పుడు ప్రతి బిల్లుకు 15 శాతం కమిషన్ తీసుకునేవాడని పర్సంటేజ్ లేనిదే ఫైలు ముందుకు కదిలేది కాదు. ముద్దుగా పర్సంటేజ్ కి బా..జీ పేటెంట్ అని పిలిచేవారు. ఆయనపై అప్పట్లోనే వెల్లువెత్తిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో తిరుపతి కేంద్ర కార్యాలయం వారు విచారణకు సైతం ఆదేశించారు. ఆ సందర్భంలో విచారణ అధికారుల కాళ్లు చేతులు పట్టుకుని ఏదో విధంగా బయటపడ్డాడు. అయినప్పటికీ ఇతని తీరులో మార్పు రాలేదని విద్యుత్ అధికారులు బాహాటంగానే చెబుతున్నారు. ఎంతలా అవినీతి అక్ర ఉన్నాయంటే.. బెంగళూరులో రూ నాలుగు కోట్లు విలువచేసే అనంతపురం అర్బన్ లో రూ రెండు కోట్లు విలువచేసే మరో ఇల్లు ఉన అంతేకాదు సుమ.. లెక్కకు మించి స్థలాలు ఇతను ఎగబెట్టాడని కార వర్గాలే బాహాటంగా చెబుతుంటాయి. విద్యుత్ శాఖలో ఓ సాధారణ ఉద్ ప్రస్థావన మొదలుపెట్టిన ఈ ఏఎస్ఓ ఇప్పుడు అర్ధ కోటీశ్వరుడిగా చ అవుతున్నాడు అంటే ఎక్కడిది ఆ డబ్బు..? ఏమిటి ఆ కిటుకు..? అన ఉద్యోగి వ్యవహారం పై పూర్తి విచారణ చేస్తే మరిన్ని విషయాలు బ వచ్చే అవకాశం విద్యుత్ శాఖ వర్గాలు అంటున్నాయి. ఇలా అక్రమాలకు పాల్పడిన ఇతనిలో ఉన్న ఇంకో ( ఓ ఉద్యోగి మృతికి కార కోణం.. మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

పర్సంటేజీకి పేటెంట్‌గా మారిన బా.. జీ వ్యవహారం లోతుల్లోకి వెళ్లే కొద్ది విస్మయం కలిగిస్తుంది. అవినీతి అక్రమాలే కాదు సుమా.. ఇతనిలో మరో కోణం కూడా ఉంది. అందులో ఒకటి క్యాస్ట్ ఫీలింగ్ కాగా మరిన్ని కోణాలు జుగుప్స కలిగించే విధంగా ఉన్నాయి. ఆ వ్యవహారాలన్నీ మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం. అదేవిధంగా ఆ ఉద్యోగి మృతికి ఇతడే కారణమని వస్తున్న ఆరోపణలపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఎందుకు విచారణ చేయడం లేదో..? దాని వెనుక ఉన్న మర్మం కూడా వెలుగులోకి తీసుకొస్తాం.



## మండ్లిపల్లిలో భారీ చోరీ

### 3 లక్షల నగదు , 25 తులాల బంగారం, 26 తులాలు వెండి ఆభరణాలు చోరీ

**చోరీ జరిగిన ఇంటిని పరిశీలించిన కదిరి డి ఎస్పి**

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని మండ్లి పల్లి గ్రామంలోని బొమ్మిరెడ్డి మల్లికార్జున రెడ్డి భారీ చోరీ జరిగింది. మల్లికార్జున రెడ్డి, కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమాచారం తెలుసుకున్న దొంగలు ఈ చోరీకి పాల్పడిన సమాచారంగా ఉంది. మల్లికార్జున్ రెడ్డి బీరు వాలో దాచి ఉంచిన రూ.3 లక్షల నగదు, 25 తులాల బంగారం, 26 తులాల వెండి ఆభరణా లు దొంగలు దోచుకెళ్లిన ట్లు మల్లికార్జున్ రెడ్డి తనకల్లు ఎస్ఐ గోపికి ఫిర్యాదు చేశారు. ఫిర్యా దు మేరకు కదిరి రూరల్ సీఐ నాగేంద్ర, కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామిలు ఆదివారం ఇంటిని పరిశీలించారు. సందర్భంగా డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం బృందాలను రప్పించి విచారణ చేపట్టారు. బాధితుడు మల్లికార్జున్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ఎస్సై తెలిపారు.

## అవినీతి కంత్రి!



- అనంత బస్టాండ్ సమీపంలో వంకభూమి రిజిస్ట్రేషన్
- బరితెగించిన పంచాయతీరాజ్‌లో ఓ బడా ఉద్యోగి
- దాదాపు 1.60 ఎకరాల వంక పూడ్చివేతలతో ఆక్రమణ
- అనంత నగరానికి పొంచి ఉన్న వరద ముప్పు
- ఉన్నత అధికారులు స్పందించాలంటున్న స్థానికులు
- కబ్జాకోరుల ఆట కట్టించాలంటున్న అనంత ప్రముఖులు

ప్రధాన కాలువ ఇలా ఆక్రమణలతో సైడ్ కాలువగా మారిపోయిన దృశ్యం



రెవెన్యూ డైక్లాట్ లో స్పష్టంగా అది వంక భూమి అని చూపుతున్న చిత్రం

అనంతపురం, మేజర్ న్యూస్: అతనొక ప్రభుత్వ ఉద్యోగి. బాధ్యతగా విధులు నిర్వహించి ఎందరికో ఆదర్శంగా ఉండాల్సిన స్థానంలో ఉండి అక్రమ సంపాదన కోసం అర్రలు చాచుతున్నాడు. ఆఖరికి ప్రభుత్వ వంక భూములను కూడా తనకున్న అవినీతి పరిచయాలతో రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నాడంటే ఏ స్థాయిలో ఈ అవినీతి కంత్రి ఎదిగిపోయాడో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

04



### యోగి వేమన మాటలు, పద్యాలు వింటూ

## పెరగడం భాగ్యంగా భావించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం మేజర్ న్యూస్: యోగివేమన మన రాష్ట్రంలో పుట్టడం, వారి మాటలు, పద్యాలు వింటూ పెరగడం భాగ్యం గా భావించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం జిల్లా పర్యాటకశాఖ వారి ఆధ్వర్యంలో ప్రజాకవి, సంఘసంస్కర్త యోగి వేమన జయంతి సందర్భం గా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులను జిల్లా కలెక్టర్ అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో కడప యోగి వేమన యూనివర్సిటీ నందు కొన్ని కార్యక్రమాలు, పనులు చేయడం జరిగిందని, తన వంతు బాధ్యతగా చేశానని, అయితే ఇక్కడ ఉన్నటువంటి కవి, రచయిత ఏలూరు యంకన్న ప్రసంగం ద్వారా యోగివేమన గురించి ఇంకా చాలా విషయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. యోగి వేమన చెప్పిన పద్యాలలో నాలుగు వాక్యాలుగా ఉండి చివరన విశ్వదాభి రామ వినురవేమ అనుపదం వచ్చినట్లు ఉంటాయని, అలాగే కర్ణాటకలో సర్వజ్ఞ కూడా నాలుగు

మిగతా 2లో





కటారుపల్లిలో వేమన విగ్రహం

# జీవనసారం..వేమనతత్త్వం

**వేమన జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం**

**కూడేరు, మేజర్ న్యూస్ :** ప్రజాకవిగా సంఘ సంస్కర్తగా విశ్వదాభిరామ వినురవేమ మకుటంతో పద్యాలు రాసిన వేమన గురించి తెలియని తెలుగువాడు లేడు. వేమన పద్యం తెలియని తెలుగు విద్యార్థి లేడు అనడంలో అతిశయోక్తి లేదు. వేమన కాలం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ వేమన సుమారు 1367 - 1478 మధ్య కాలములో జీవించాడు అనేది చాలామంది పరిశోధకులు అంగీకరిస్తున్న మాట. సిపి బ్రౌన్ మహాశయుడు లేకుంటే వేమన పద్యాలు వెలుగు చూసేవి కాదు. బ్రౌన్ 1839లో పుస్తకం రూపంలో వేమన పద్యాలను తొలిసారిగా ప్రకటించాడు. ఆ తరువాత వేమన పద్యాలు అనేక ముద్రణలు పొందాయి. వేమన పద్యాలపై విభిన్న కోణాల్లో పరిశోధనలు జరిగాయి. జీవనసారాన్ని తత్వాలుగా బోధించిన వేమన ఆరాధ్య కవిగానే కాదు ఆరాధ్య దైవంగా కూడా నేడు వెలువందుతున్నాడు. కుల మతాలతో పాటుగా విగ్రహారాధన కూడా వేమన వ్యతిరేకించాడు. అయిన ప్పటికీ తెలుగు ప్రాంతాల్లో చాలా చోట్ల వేమనకు గుడి కట్టి ఆరాధిస్తున్నా రు.అనంతపురం జిల్లా కటారుపల్లిలో అనంతపురం జిల్లా గాండ్లపెంట మండలం కటారుపల్లిలో వేమన జీవసమాధి అయ్యారన్నది అక్కడి వారి నమ్మకం. ఈ నమ్మకంతో రెండువందల ఏండ్ల క్రితం 1789లో వేమనకు గుడి నిర్మించారు. ఆలయ ప్రాంగణంలోని భవన ప్రాకారాలపై 150కు పైగా వేమన పద్యాలు చెక్కారు. కటారుపల్లిలో వేమన జీవసమాధి అయ్యారనే విషయమై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. చరిత్రకారులు పరిశోధకులు చాలా వరకు విభేదిస్తున్నారు. అయినప్పటికీ గ్రామస్తులు వీరి మాటను పెద్దగా పట్టించుకోవడం లేదు. తమ తాత ముత్తాతలు, వారి పేర్లు, వారి అనుభవాలు, మాత్రమే తమకు సాక్ష్యంగా భావిస్తున్నారు. పూర్వం నుండి కూడా గ్రామంలో ప్రతీ ఇంటిలో ఒక్కరికైనా వేమన పేరు కలిసి వచ్చేలా పేరు పెట్టుకోవడం ఒక ఆచారంగా కొనసాగిస్తున్నారు. కటారుపల్లిలో ప్రతి ఏటా వేమన బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు పురస్కరించుకుని బండ్ల మెరవణి, పానక పందేరం, కుంభ కూడు కార్యక్రమాలు కొనసాగిస్తారు. బండ్ల మెరవణి అంటే భక్తులు ఎండ్లబండ్లను అలంకరించుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు చెల్లించుకుకోవడం. పానక పందేరం అంటే దిస్వామివారికి తయారుచేసిన ఫలహారాలను ఆలయంలో పంచిపెట్టడం కుంభకూడు అంటేది ఆలయం ఎదుట జొన్నధాన్యాలతో రాసి పోసి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ తతంగాన్ని కుంభకూడు అంటారు. ఈ కుంభకూడును మహా ప్రసాదంగా భక్తులు పెద్ద ఎత్తున పోటీపడి తీసుకుంటారు. సత్యసాయి జిల్లా నల్లచెరువులో అనంతపురం జిల్లా కదిరి పట్టణానికి 13కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రం నల్లచెరువులో వేమనకు ఒక ఆలయం ఉంది. ప్రతిఏటా ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. కటారుపల్లిలో వేమన సజీవ సమాధి అయిన తరువాత, నల్లచెరువులో వేమన ఛాయలు కనిపించినట్టు కథలు ప్రచారంలో ఉన్నాయి. అందుకే అక్కడ వేమనకు గుడి కట్టినట్టుగా చెబుతారు.

## విద్యుత్ శాఖలో
# అర్ధశత కోటీశ్వరుడు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

**కాళ్ల బేరంతో విచారణ నుంచి బయటపడ్డాడు..**

ఈ గణాంకాల అధికారి పై గతంలోనే అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతో తిరుపతి విద్యుత్ శాఖ కేంద్ర కార్యాలయ అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో విచారణ కూడా ప్రారంభించడంతో వణికిపోయిన ఈ గణాంకాల అధికారి తనపై వేటుపడకుండా ఉండేందుకు ఏ స్థాయికి కావాలన్నా దిగజారి పోయాడు. ఎంతగా అంటే చివరికి కాళ్ల బేరానికి వచ్చి విచారణ నుంచి బయటపడ్డాడని సాక్షాత్తు విద్యుత్ శాఖ ఉద్యోగులను ఎవరిని అడిగినా బాహాటంగానే చెబుతారు. ఒకసారి విచారణ జరిగినా.. పై అధికారులు, అనంతపురం విద్యుత్ శాఖ ఉన్నతాధికారి మందలించినా.. తీరు మార్చుకోమని హెచ్చరించినా.. ఈ గణాంకాల అధికారిలో మాత్రం మార్పు రాకపోవడంతో కిందిస్థాయి ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**రూ.కోట్లు విలువచేసే ఆస్తులపై**
**ఏసీబీ అధికారులు విచారణ చేస్తే మరి న్నివాస్తవాలు వెలుగులోకి..**

సాధారణ ఏవోగా ఆ తర్వాత ఎస్ ఏ ఓ గా పనిచేస్తున్న ఈయనకు లెక్కకు మించి ఆస్తులు ఉన్నాయని భోగట్ట. ఈయన గురించి 'మేజర్ న్యూస్ ' వివరాలు సేకరించి క్రమంలో బెంగళూరులో రూ.4 కోట్లు విలువచేసే ఇల్లు, అనంతపురంలో 2కోట్లు విలువచేసే ఇల్లు, లెక్కకు మించి స్థలాలు ఉన్నట్లు ఆ కార్యాలయ వర్గాల ద్వారా తెలిసింది. అదే ఏసీబీ అధికారులు విచారణ చేస్తే మరిన్ని అవినీతి అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉంది.



## అంబిగర చౌడయ్య
# జయంతి వేడుకలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రంలో బెస్త కులస్థులు ఆధ్వర్యంలో అంబికార చౌడయ్య జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు పాల్గొన్నారు. అంబిగర చౌడయ్య చిత్రపటాన్ని రథంపై ప్రత్యేకంగా అలంకరించి పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. వందలాది మంది మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులను గజమాలతో బెస్త కులస్తులు సన్మానించారు.

## రోడ్డు ప్రమాదంలో
## గంగవరం వాసి మృతి... ఒకరికి గాయాలు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన హరిజన కృష్ణ (38) తుగ్గిలి సమీపంలో లారీ ద్విచక్ర వాహనంను ఢీకొనడంతో కృష్ణ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. భార్య తిమ్మక్క తెలిపిన వివరాలు మేరకు నా భర్త కృష్ణ పెయింటింగ్ చేస్తూ జీవనం సాగించేవాడని, శుక్రవారం పెయింటింగ్ పని నిమిత్తం ఆదోని పట్టణంకు అనంతపురంకి చెందిన గోవిందుతో కలిసి కృష్ణ ద్విచక్ర వాహనంలో పోతూ తుగ్గలి మండలం గిరిగేట్ల గ్రామం విశ్వం డాబా వద్ద రాత్రి సమయంలో లారీ డ్రైవర్ అజాగ్రత్తతో ఇండికేటర్ వేసుకోకుండా ద్విచక్రవాన్ని ఢీకొనడంతో కృష్ణ కిందికి పడి తలకు బలమైన రక్త గాయాలు అవడంతో అక్కడికక్కడే మృతి చెందాడని భార్య తిమ్మక్క తెలిపింది. గోవిందు అనే వ్యక్తికి గాయాలవ్వడం జరిగిందన్నారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారని తెలిపారు.

# ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

**- గవి మఠం ఉత్తరాదికారి కరి బసవ రాజేంద్ర స్వామి**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వజ్రకరూరు మండల పరిధిలోని తట్రకల్ గ్రామంలో జంగమ కాలనీ నందు ఆదివారం వీరభద్రయ్య స్వామి జంగమ పర్తమ్మల పుణ్యారాధన కార్యక్రమం మెల్గొండ మఠం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా ఉరవకొండ గవి మఠ ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర స్వామి, పాల్తూరు వీర శివాచార్య స్వామిలు వారు పాల్గొన్నారు. ముందుగా వీరభద్ర స్వామి సమాధికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గవి మఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వామి, పాల్తూరు చెన్న వీర శివాచార్య స్వాములను ట్రాక్టర్ మీద గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వాములవారు ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మిక ధర్మాన్ని పాటించాలని, ప్రతి ఒక్క వీరశైవుడు ఇష్ట లింగ పూజ ప్రతిరోజు చేయాలన్నారు. మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎలాంటి కష్టం లేకుండా వారిని చూసుకోవాలన్నారు. నేటి సమాజంలో వృద్ధ ఆశ్రమాలు పెరిగిపోయి అన్ని ఉన్నా కూడా అనాధ వృద్ధాశ్రమాలకు తల్లిదండ్రులు వెళ్తున్నారన్నారు. తమ పిల్లలకు హిందూ ధర్మాన్ని, ఇష్ట లింగ పూజ, హిందూ పండగల గురించి ఆచారాలు సంప్రదాయాల గురించి తెలియజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెల్గొండ మఠం ఉద్దానయ్య స్వామి, గంగాధరయ్య స్వామి, శివలింగయ్య స్వామి, బుగ్గయ్య స్వామి, ఎర్రి స్వామి, మల్లికార్జున స్వామి, అమరేశ్ స్వామి, శంకర్ స్వామి, జగదీష్ స్వామి, విశ్వనాథ్ స్వామి, గిరీష్ కుమార్, మల్లికార్జున, హరీష్ కుమార్, మెల్గొండ మఠం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి బెలుగుప్ప మండలంలో
# ఉచిత పశువైద్య శిబిరాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు బెలుగుప్ప మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తామని పశువైద్యాధికారి రమేష్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహించబడినని, రైతులు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. సోమవారం నుండి ప్రతిరోజు రెండు గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. సోమవారం 20వ తేది అంకంపల్లి మరియు కోనంపల్లి గ్రామాలలో ఈ కార్యక్రమం మొదలవుతుందని గ్రామాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తెలిపారు.

## పామిడి జామియా మసీదు వక్స్ బోర్డు స్వాధీనం

**పామిడి. మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వక్ బోర్డు మత సాంప్రదాయ ప్రకారం అనంతపురం జిల్లా వక్ బోర్డుకు సంబంధించిన ఇన్స్పెక్టర్ రహీమ్, మరియు సిబ్బంది ఇస్మాయిల్ శనివారం పామిడి జామీయా మసీదును తన వక్స్ బోర్డు ఆధీనంలోకి తీసుకున్నట్లు (మెయిన్ బజారులోని పెద్ద మసీదు)కు నోటీసు కూడా అతికించినట్లు మతపెద్దలు తెలిపారు.ఆబోర్డు ఇన్స్పెక్టర్ రహీం స్తానిక పోలీసుస్టేషన్ లో సిఐ.యుగంధర్ కి సంబంధించిన సర్కులర్ కూడా అందించినట్లు తెలిపారు.ఇప్పటి వరకూ వున్న జామియా మసీదు ముతవల్లిగా ఉన్న, కమిటీ కాలపరిమితి గడువు రెండు ఏళ్ళు ముగియడంతో ఆ కమిటీని రద్దుచేయడం జరిగినట్లు అధికారులు తెలిపారు.తిరిగి నూతన కమిటీని ఎన్నుకొనే వరకూ వక్ఫ్బోర్డు ఆధ్వర్యంలో మసీదు మత కార్యకలాపాలు కొనసాగుతాయని మత పెద్దలు కొందరు తెలిపారు.

## శివాలయానికి పళ్లేలను
## వితరణ చేసిన ఎస్సై, ఎంపీడీఓ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శివాలయానికి ఎస్సై నగేష్, ఎంపీడీవో లక్ష్మీశంకర్‌లు స్టీలు పళ్లేలను వితరణ చేశారు. నిత్యం శివ నామస్మరణతో ప్రత్యేక పూజలు అందుకుంటున్న ఎర్రగుంట రోడ్‌లోని బొమ్మలయుడి శివాలయానికి అనేక మంది భక్తులు వస్తుంటారు. అనేక మంది శివమాలదారులు ప్రసాదాన్ని భుజించి, అక్కడే నిద్రిస్తుంటారు. వారి సౌకర్యార్థం ఆలయానికి కుందుర్పి ఎస్ఐ నగేష్, ఎంపీడీవో లక్ష్మీశంకర్ లు ఒక్కొక్కరు పదిచొప్పున వితరణ చేసిన స్టీల్ పళ్లేలను శివమాలదారుడు గొల్లపల్లి ప్రసాద్ ద్వారా ఆలయానికి అందచేయడం పట్ల శివ భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు అష్టశ్వర్యాలు, మంచి ఆరోగ్యం కల్పించాలని దేవున్ని కోరారు.

## మోడల్ డీఎస్సి ద్వారా అభ్యర్థుల్లో అవగాహన తీసుకురావాలన్నదే మా లక్ష్యం

**మోడల్ డీఎస్సి పరీక్ష కు అనూహ్య స్పందన**

**మోడల్ డీఎస్సి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అమిలినేని**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మోడల్ డీఎస్సీ పరీక్ష ద్వారా అభ్యర్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అడుగులు వేసింది. ఆదివారం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ డీఎస్సి పరీక్షకు వేలాది మంది అభ్యర్థులు హాజరయ్యారు. ముందుగా మోడల్ డీఎస్సీ పరీక్షను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ తో కలిసి పరిశీలించారు. మోడల్ డీఎస్సీ నిర్వహించడంపై ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కళ్యాణదుర్గం నియోజకవర్గానికి సేవా భావం కలిగిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ దొరకడం అందరి అదృష్టం అన్నారు. అనంతరం మోడల్ డీఎస్సీ పరీక్షకు వందలాదిమంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయనున్నారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలకు ముగ్ధులైన ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా తమ వంతు సహకారాలు అందించారు. వారందరికీ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## శింగనమల చెరువు

# రూపురేఖలు మారేనా?







### ఆయకట్టు రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరికేనా...?

#### రంగ రంగ శ్రీరంగా రంగరాయల చెరువు అభివృద్ధి జరిగేనా...!

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగ రాయల చెరువు అనంతపురం జిల్లాలోని అతిపెద్ద చెరువుగా పేరుగాంచింది. ఈ చెరువును శ్రీ రంగరాయలు నిర్మించడం జరిగింది. ప్రస్తుతము ఆయకట్టు రైతులు మరియు మండల ప్రజలు శింగనశల చెరువు రూపు రేఖలు మారాలని ఆయకట్టు రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకాలని పాలకులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆ వైపుగా అడుగులు వేయాలని కోరుతున్నారు. శింగనమల మండల వాసులు పడుతున్న ఇబ్బందులు కూడా తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

#### రంగరాయల చెరువు భద్రమేనా..

శ్రీ రంగరాయలు నిర్మించిన చెరువు,చెరువు కట్ట,తూములు,కాలువలు ఎలా నిర్మించారో అలానే వున్నాయి తప్ప వందల సంవత్సరాలు అవుతున్న వాటిని మరమ్మతులు చేయడం కానీ నూతన విధానాలుగా తీర్చి దిద్దడం కానీ చేయాలనే ఆలోచనలే ఎవరికి రావడం లేదు. ఇలాంటి పురాతన చెరువుల మరమ్మతుల కోసం ప్రపంచ బ్యాంకు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్న చెరువు అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు తయారయింది. ముఖ్యంగా శింగనమలలోని శ్రీరంగరాయల చెరువు నిండి మరువ పారితే నీటి ఉధృతి తగ్గేవరకూ 40 నుంచి 50 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. ఈ సమస్య పరిష్కారానికి మరువ వద్ద బ్రిడ్జి నిర్మించాలన్న ప్రతిపాదన కొన్నేళ్ల నుంచి ఉంది. గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 30 కిలోమీటర్లు చుట్టువేసుకుని రావాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. బ్రిడ్జి నిర్మిస్తామని పాలకులు మాటలు చెప్పడం తప్ప ఇచ్చిన హామీ ఎవరు నెరవేర్చడం లేదని ప్రజలు తీవ్ర అసహ నం వ్యక్తం చేస్తున్నారు. 1947 స్వాతంత్ర్యం అనం తరం ఎంతోమంది ప్రజా ప్రతినిధులు పాలకులు మారారు తప్ప శింగనమల చెరువు తలరాత మాత్రం మారడం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శింగనమల నియోజకవర్గ వాసులు ఎంతోమంది ఎమ్మెల్యేలుగా, ప్రభుత్వ విఫ్ , ప్రభుత్వ చీఫ్ విఫ్,మంత్రులుగా, ముఖ్యమంత్రి, రాష్ట్రపతులుగాను ఎన్నికయ్యారే తప్ప శింగనమల చెరువు అభివృద్ధికి చేసిందేమి లేదని మండల వాసులు విమర్శిస్తున్నారు. చెరువు అభివృద్ధి మేము చేశామంటే మేము చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చెరువు అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకు నిధులు కోట్ల రూపాయలు వచ్చా యని వినడమే తప్ప చెరువు భద్రత కోసం ఆయకట్టు రైతులకు ఉపయోగపడే పనులు చేసిన దాఖలాలు లేవని ఆయకట్టు రైతులు విమర్శలు చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు కోట్ల రూపాయలు వచ్చినప్పుడు నామమాత్రపు పనులు చేసి బిల్లులు చేసుకోవడం తప్పా చెరువు కట్ట మరమ్మతులు కానీ తూముల మరమ్మతులు కానీ కాలువల మరమ్మతులు కానీ చేసిన దాఖలాలు లేవనే ఆరోపణలు వస్తున్నాయి.

#### ఆయకట్టు రైతులు..

రైతులకు ఉపయోగకరమైన పనులు సైడు వాల్ ,సైడువాలు నుంచి కాలువ గట్టులు మరమ్మతు మరియు దారి,పొరలకు దారి,కాలువ పక్కన సీసీ రోడ్డులా దారి,తూములన్ని రిపేర్ చేయడంతో పాటు తుములకు బదులుగా షట్టర్ సిస్టం ఎర్పాటు చేయాలి.అధిక వర్షపాతం, వరదలు వచ్చినప్పుడు శింగనమల చెరువు ఎక్కడ తెగిపోతుందని మండల ప్రజలు చాలా భయభ్రాంతులకు గురవుతుంటారు.

#### ఆయకట్టు సాగుకు తప్పని తిప్పలు..

శింగనమల చెరువు ఆయకట్టు కింద పంటలు సాగు చేయాలంటే చాలామంది రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొంతమంది రైతులు పంటల సాగుకు పెట్టుబడి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరికొంతమంది రైతులు పంట పండిన అనంతరం పంట కొనుగోలుదారులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఒకవేళ వచ్చిన వ్యాపారులు, దళారులు తక్కువ రేటుకు కొనుగోలు చేసుకుంటున్నారని దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ శాతం ఆయకట్టు భూములు సొంత రైతులు లేకపోవడం చాలామంది కౌలు రైతులు తీసుకొని పంటలు సాగు చేయాలంటే పెట్టుబడులే ఎక్కువ రావడంతో పాటు పంట గిట్టుబాటు కావడంలేదని పెట్టుబడులు కూడా నష్టపోయే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భూముల యజమానులకు కౌలు చెల్లించడంతోపాటు పంటలు సాగుచేయక కంప చెట్లు ఎక్కువగా ఉండడంతో వాటిని తొలగించుకొని పంట పొలాలు సాగు చేయాలంటే వేలాది రూపాయలు ఎకరాకు ఖర్చు అవుతుందని వచ్చేది మాత్రం చాలా తక్కువగా ఉందని దీంతో తాము తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చాలామంది రైతులు పంటలు కూడా పెట్టుకోవడం లేదు.అందుకు చాలా వరకు భూములు బీడుగా మారుతున్నాయి. ప్రభుత్వం స్పందించి రైతులకు పెట్టుబడి సాయం అందించడంతోపాటు పంటల నష్టపోతే పంట నష్టపరిహారం అందిస్తే రైతులు పంట సాగు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పలువురు రైతులు కోరుతున్నారు. పంట కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఎర్పాటు చేస్తే రైతులకు ఉపయోగకరంగా వుంటుందని ఆయకట్టు రైతులు వేడుకుంటున్నారు.

---

## డామిట్.. డీసిటీఓ దారిదోపిడి అడ్డం తిరిగింది..

**మరో నాలుగు నెలలు ఉంటే రిటైరవుతున్న ఈ అధికారి దారి దోపిడీ వ్యవహారం మాత్రమే కాదు సుమా... గతంలో కాసుల కక్కుర్తి తో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు కమర్షియల్ టాక్స్ శాఖ వర్గాల టాక్. ఈ విధమైన అక్రమ వసూళ్లకు పాల్పడడంతో పాటు డి సి టీ ఓ గతంలో పాల్పడిన అనేక అవినీతి అక్రమాలు మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**



▸▸ మొదటి పేజీ తరువాయి

వాహనదారుల వద్ద దారిదోపిడికి పాల్పడే వ్యవహారానికి తెరలేపాడు. ఔను... ఈయన సాక్షాత్తు అనంతపురం జిల్లా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్. విధులు అనంతపురంలో నిర్వహిస్తుంటే.. తన పరిధిలోకి రాని జాతీయ రహదారిపై అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యవహారం వీడియోలతో సహా వెలుగు చూసింది. అనధికార వాహనంలో బంధువులతో కలిసి వసూళ్లకు దిగాడు. ఎవరికి అనుమానం రాకుండా తెల్లవారుజామున దారిదోపిడికి పాల్పడే క్రమంలో బొలెరో, ఐచర్ వాహనం డ్రైవర్లు అనుమానంతో అడ్డం తిరిగారు. అనధికార వాహనంలో వచ్చి ఐడి కార్డులు చూపకుండా సార్ లోపల ఉన్నాడు.. డబ్బులు ఇవ్వాలని ఎందుకు డిమాండ్ చేస్తున్నారని ప్రశ్నించారు. కనీసం రసీదు కూడా చూపకుండా ఎలా డబ్బులు డిమాండ్ చేస్తారని నిలదీయడంతో కాసేపు బుకాయించే ప్రయత్నం చేసినా వాగ్వివాదం పాకాన పడటంతో డీసీటిఓ సుబ్బరాయుడు తనదైన శైలిలో జారుకున్నాడు. ఈ విధంగా అనాధికార వసూళ్ళకు పాల్పడుతున్న ఈ అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా..? తిలాపాపం తలా పిడికెడు అన్నచందంగా ఉదాసీనంగా ఉండిపోతారా వేచి చూడాలి..?



---

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించిన మచ్చుకు ఒక కబ్జా ఉదాహరణకు తీసుకుంటే.. అనంత నగర బస్టాండ్ సమీపంలోని అది పక్కా భూమి ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల్లో ఏ రికార్డు తీసుకున్న సర్వే నెంబర్ 160, 161, 162, అందులోని లెటర్స్ 1,2,3 మేరకు దాదాపు 1.60 ఎకరాల వరకు చుక్కల భూమిగా వంకబోకుగా రెవెన్యూ రికార్డులో చూపుతుంది. అయితే ఆ భూమిలోనే మన ఈ బడా ఇంజనీర్ ఏకంగా 8 సెంట్లు తన శ్రీమతి సునీత పేరు మీద ఎంచక్కా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇదే విషయంపై స్థానికంగా ఉన్న పలువురు ఈయనను నిలదీస్తే తాను కేవలం 8 సెంట్లు మాత్రమేనని, ఆ పక్కనే ఉన్న మైత్రి హాస్పిటల్ వాళ్ళు ఓ అర్ధఎకరా వరకు కబ్జా చేశారు అది కనిపించడం లేదా? అంటూ వారిపైనే ఎగిసి పడినట్లు తెలిసింది. ఆ వంక భూమిని ఆయన ఏ స్థాయిలో కబ్జా చేశాడు అన్నది ఆధారిత ధ్రువపత్రాలతో పాటు "మేజర్ న్యూస్" ఇలా బహిర్గతం చేస్తుంది.

పాఠకులారా తిలకించండి ఆద్యంతం. మరొక కథనంలో ఆ ఉద్యోగి ఎక్కడ పని చేస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి ఆయన సంపాదించిన అక్రమ ఆస్తులు ఎంత, బస్టాండ్ సమీపంలోని ఈ వంక భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు స్పష్టంగా అందరికీ అర్థమయ్యేలా వివరించే ప్రయత్నం చేస్తుంది మీ మేజర్ న్యూస్. అనంత నగరానికి పొంచి ఉన్న వరద ముప్పు అనంత నగరంలోని ప్రధాన కాలువలైన నడిమి వంక, మరువవంక ఆక్రమణలతో కుంచించుకుపోతున్నాయి. ఫలితం చిన్నపాటి వర్షాలకు కూడా నగరంలోని పలు డివిజన్లు వరద ముంపుకు గురవుతున్నాయి. ఇటీవల బస్టాండ్ సమీపంలో కొందరు వంకను పూడ్చివేసి అనధికారిక నిర్మాణాలు చేపడుతూ ఉండటంతో నగరానికి వరద ముప్పు మరో సారి పొంచి ఉంది అన్నది స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి కబ్జా కోర్ల ఆట కట్టించాలని పలువురు స్థానికులు, అనంత ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ విషయంపై స్థానిక పాలకులు, జిల్లా కలెక్టర్ ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.


ONE HUNDRED RUPEES
ANDHRA PRADESH
100
07AA 659961

వంక భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న పత్రాలు






# నార్పల మండల వాసులకు తప్పని తిప్పలు..!

## - అవసరం లేని చోట ఆర్టీసీ బస్టాండ్..

## - అవసరం వున్నచోట బస్సు షెల్టర్ కూడా కరువేనా..?

నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల ప్రజలకు తీవ్ర అవస్థలు తప్పడం లేదు.నార్పల మండల కేంద్రం మేజర్ పంచాయతీ వేల మంది జనాభా వున్నారు. నార్పల మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు వెళ్లడంతో పాటు అనంతపురం, తాడిపత్రి, ధర్మవరం వంటి పట్టణాలకు కూడా ఆర్టీసీ బస్సులు సౌకర్యం కలదు. అయితే ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులకు,ప్రజలకు అవసరం లేని చోట నిర్మించి,అవసరం ఉన్న చోట గాంధీ సర్కిల్లో కనీసం ప్రయాణికులు నిలవడానికి కూడా నీడలేని పరిస్థితి దాపురించింది.కనీసం బస్సు షెల్టర్ కూడా లేకపోవడంతో ప్రయాణికులతో పాటు ప్రజలు ముఖ్యంగా వ్యాపారస్తులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ కూడా పూర్తి శిధిలావస్థకు చేరుకుంది. కనీసం అక్కడికి ఎఒక్క బస్సు పోతున్న దాఖలాలు లేవు. ఈ సమస్యపై కొంతమంది నాయకులు ఇప్పటికే అనంతపురం జిల్లా కలెక్టర్ దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నార్పల గాంధీ సర్కిల్లో కనీసం బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు మండల ప్రజలు కోరుతున్నారు.

# అట్టహాసంగా తాడిమర్రిలో ఇస్తెమా..



తాడిమర్రి. మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో స్థానిక శ్రీ కాశిరెడ్డి నాయన నిత్య అన్నదాన క్షేత్ర సమీపంలో ముస్లింలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఇస్తమా కార్యక్రమం ఆదివారము నాడు అట్టహాసంగా ప్రారంభమైనది ఆదివారం సాయంకాలం ముస్లింలు మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు కురాన్ మహమ్మద్ ప్రవక్త తెలిపిన నిత్య జీవన విధానం అలాగే ముస్లింలు ఏ విధంగా నడుచుకోవాలి నమాజ్ సమయానికి చేసుకోవాలి అదేవిధంగా ముస్లింలు ఒకరి ఒకరు ఐక్యతగా ఉండాలని వాళ్ళ అంశాలపై వారు సంభాషించుకున్నారు. వచ్చిన ముస్లిం సోదరులకు కదిరి పేరూరు చిన్న కొత్తపల్లి ముస్లిం సోదరులు తక్కువ ధరకే విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఇస్తమాకు వచ్చిన ముస్లింలు విందును ఆరగించి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా గురునానక్, గురుగోవింద్‌సింగ్ జయంత్యోత్సవాలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : సిక్కు గురువులు గురునానక్ జీ గురు గోవింద్ సింగ్ జయంతోత్సవాల సందర్భంగా కుల మతాలకు అతీతంగా సిఖ్ సత్ సంగత్ ఆధ్వర్యంలో కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని మతాల సంస్కృతుల ఆచారాల పండుగల్లో ఒకరినొకరు సహకరిస్తూ భారతీయులందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఐకమత్యంతో మనుగడ సాగించాలని మతోన్మాద శక్తులను కూకటి వేళ్ళతో పెకిలించాలని అన్నారు. అనంతరం సిక్కులు పండ్లు పలహారాలు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇందాద్, సీనియర్ న్యాయవాది రామచంద్రా రెడ్డి, ఉదయ్ కుమార్, మింటూ మనోజ్, పల్వీందర్ సింగ్, ఓంకార్ సింగ్, భగవాన్ సింగ్, నాందారీ సీడ్స్ షేక్ షబ్బీర్, మాజీ వైస్ చైర్మన్ జబీవుల్లా, అమానుల్లా, అబ్దుస్సలాం, హాబీబ్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం చేపట్టే అన్ని ప్రాజెక్టులలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎం రవిశంకర్, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు, డిప్యూటీ తహసిల్దార్ శంకరయ్య కోరారు. ఆదివారం నగరంలోని ఎన్జీవో కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జీరో పేదరికం దిశగా ఆర్థిక అసమానతలు తగ్గించి, సమాజంలో అట్టడుగునా ఉన్న 20 శాతం మంది ప్రజలకు చేయూతనిచ్చి ఆర్థిక బలోపేతం చేయడానికి పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్షిప్ ( పి 4) విధానం అమలు చేయనున్నట్లు ప్రకటించడం, ఎందుకు రాష్ట్ర ప్రజల నుంచి సలహాలు, సూచనలు సిద్ధంగా ఉన్నామని చెప్పడాని స్వాగతిస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే ఎస్సీ ,ఎస్టీ ,బీసీలకు జనాభా ప్రతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పి4 విధానంలో మార్పులు చేసి రాష్ట్రంలో చట్టబద్ధంగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు తెలిపారు.

# ఒనికే ఓబవ్వ ధీరత్వానికి ప్రతీకగా విగ్రహం ఏర్పాటు

## - ఉరాల కళాకారులకు పెన్షన్ విషయంపై సీఎంతో చర్చిస్తా..

## - ఒనికే ఓబవ్వ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



**గుడిబండ , మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో ఆదివారం ఒనికే ఓబవ్వ జయంతి వేడుకలు మాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు.ఈ వేడుకలలో భాగంగా తొలుతగా వారికి మాల నాయకులు, గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, చిత్రదుర్గ కోట సామంతరాజుల రాజ్యాన్ని శత్రు సైన్యం నుండి కాపాడేందుకు వీరోచిత పోరాటాన్ని చేసిన వీరవనిత ఒనికే ఓబవ్వ ధైర్యసాహసాలు ఆమె చేసిన పోరాట పటిమ భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేందుకు ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.. ..పల్నాడు సైన్యాధ్యక్షుడు మాల వీర కన్నమదాసు, ఒబవ్వ వంటి పోరాట వీరుల చరిత్రను తెలియజేసేందుకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఒనికే ఒబవ్వ జయంతి కార్యక్రమాలు నిర్వాహకులు విరివిగా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా డప్పు కళాకారులకు ప్రతినెల పెన్షన్ వస్తున్న విధంగా ఉరాలు మోగించే మాల కళాకారులకు కూడా పెన్షన్ ఇచ్చే విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకె ళతానని మాల కళా కారులకు ఆయన హామీ ఇచ్చారు. నియోజక వర్గంలోని సీసీ రోడ్లు లేని దళిత కాలనీలు ఉండకూడదని, సీసీ రోడ్లు లేని కాలనీలలో త్వరితగతిన రోడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.. దళిత కాలనీల్లో మౌలిక సదుపాయాలు, మంచినీటి వ్యవస్థ, పాఠశాలలు అన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు చూస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్ , డైరెక్టర్ కమలమ్మ, మాజీ , మాల తాలూకా అధ్యక్షులు పాండురంగప్ప, బసవరాజు, సోము, మండలాల కన్వీనర్లు మద్దనకుంటప్ప, దాసిరెడ్డి, లక్ష్మీనారాయణ, గణేష్, క్లస్టర్ ఇన్చార్జిలు, అనుబంధ కమిటీల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో ప్రభుత్వ భూములకు కరువైన రక్షణ

## - మాయమవుతున్న రాళ్లగుట్టలు, ఇరిగేషన్ భూములు

## - ఇరిగేషన్ భూముల్లో హొటల్లను ఖాళీ చేయించడానికి పూనుకున్న మున్సిపల్ అధికారులు



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా లోబడా బాబులు తలుచుకుంటే ఏమైనా చేయగలరు, రెవిన్యూ అధికారులు తలచుకుంటే రాళ్ళ గుట్టలు సైతం సాధారణ భూములుగా మారుతాయి. ఇదే పరిస్థితి పుట్టపర్తిలోని ప్రభుత్వ భూములకు నెలకొంది. ప్రభుత్వ భూములకు రక్షణగా నిల్వవలసిన రెవెన్యూ అధికారులే భూ బకాసులకు కొమ్ముకాస్తుండడం పలు విమర్శలకు తావిస్తోంది. పుట్టపర్తిలో ఇరిగేషన్ భూములే కాదు రాళ్ల గుట్టలు కూడా మాయమవుతున్నాయి. 2024 ముందు రెవెన్యూ రికార్డుల్లో రాళ్ల గుట్టలు, ఇరిగేషన్ భూములుగా ఉన్న ప్రభుత్వభూములు 2025 కి పెద్దల చేతుల్లోకి వెళ్లిపోవడం జరిగింది. ప్రస్తుతం రెవిన్యూ రికార్డులు తనిఖీ చేస్తే ఆన్లైన్లో పలు ప్రముఖుల పేర్లతో 1బీ కనిపించడం జరుగుతోంది. ఇది ఎవరి తప్పిదం అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఓ ప్రైవేట్ విద్యాసంస్థ అధినేత పేరిట 2.45 ఎకరాలే కాకుండా మరో 0.77 ఎకరాల రాళ్లగుట్ట సైతం ఆయన పేరిట 1బి ఆన్లైన్లో కనిపిస్తుండడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ రాళ్లగుట్టలకు రెవెన్యూ అధికారులు ఎప్పటినుంచి 1బిలు ఇష్యూ చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేదలు ఇల్లు నిర్మించుకోవడానికి భూములు కేటాయించాలని ప్రజా సంఘాల నాయకులు రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నా స్పందన కరువైందని అన్నారు. కానీ ఆ అధినేతకు ఎకరాలు మీద ఎకరాలు భూములు ఎలా చేయిస్తున్నారు. ఎనుములపల్లిలో పేదలు సాగు చేసుకుంటున్న భూమిని రైతులకు తెలియకుండా రహదారిగా మార్చేయడం జరిగింది. ఇలా పేదలకు తెలియకుండా రెవిన్యూ రికార్డులు మార్చేయడం దారుణమని రైతులు వాపోతున్నారు. అదేవిధంగా పుట్టపర్తిలోని పశు వైద్యశాల పక్కన ఉన్న ఇరిగేషన్ భూమిలో కొందరు పేదలు పొట్టకూటి కోసం కొన్ని బంకులు ఏర్పాటు చేసుకున్నారు. నిత్యం చిరు వ్యాపారం చేసుకుంటూ కూలి డబ్బులు సంపాదించుకుంటున్న పేదలపై ఇరిగేషన్ మున్సిపల్ అధికారులు ఖాళీ చేయాలని హుఖుం జారీ చేయడంపై ప్రజలు మండిపడుతున్నారు. బడా బాబులు ఇరిగేషన్ భూముల్లో భవంతులు నిర్మిస్తున్నా, 1బిలు చేయించుకుంటున్నా ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎక్కడి న్యాయమని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పొట్టకూటి కోసం జీవనం సాగిస్తున్న తమపై వేధింపులు ఆపి, ఇరిగేషన్ భూముల్లో భవంతుని నిర్మించిన వారిపై చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

**బాదితులు : రవి, హొటల్ యజమాని, పుట్టపర్తి :** గత 10 సంవత్సరాల నుంచి ఇరిగేషన్ భూమిలో చిన్న హొటల్ పెట్టుకొని బ్రతుకుతెరువు కొనసాగిస్తున్నా ను. హొటల్లో నేను నా భార్య రోజంతా పని చేసిన దిన కూలి గిట్టుబాటు అవుతుం ది. ఇప్పుడు ఉన్నట్టుండి మున్సిపల్ అధికారులు హొటల్ తొలగించమని చెప్పడంతో రోడ్డును పడవలసి వస్తుంది. అధికారులు మాపై దయ ఉంచి హొటల్ ఖాళీ చేయకుండా చేయండి.

**నాగమణి, టీ స్టాల్ నిర్వాహకులు, పుట్టపర్తి :** అన్నా నేను 5 సంవత్సరాల నుంచి హొటల్ నడుపుకుంటున్నాను. మా పిల్లలను ఈ హొటల్ ద్వారానే పోషించుకోగలుగుతున్నాను. ఇప్పుడు ఉన్నట్టుండి ఇరిగేషన్ భూమిలో హొటల్ ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేయడం దారుణం. కలెక్టర్ గారు స్పందించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

**షరీఫ్, ఏసీ మెకానిక్ , పుట్టపర్తి :** ఇరిగేషన్ భూమిలో నా బంకును వేసుకోవడం నిజమే. కానీ రోడ్డులో ఎవరికి కూడా ఇబ్బంది కలిగించకుండా మా పనులు చేసుకుంటున్నాం. రోజు కూలి సంపాదించుకుంటూ ఇక్కడ పని చేసుకుంటున్నాను. కానీ ఇప్పుడు ఉన్నట్టుండి ఖాళీ చేయమని చెప్పడం వల్ల మా కుటుంబం రోడ్డున పడుతుంది. అధికారులు దయవుంచి మాపై కరుణ చూపాలని కోరుతున్నాను.

**సత్యవతి, హొటల్ నిర్వాహకులు, పుట్టపర్తి :** కరోనా సమయంలో రోగులకు ఆహారాన్ని మా హొటల్ నుంచి సరఫరా చేసాము. కానీ ఇప్పటివరకు డబ్బులు చెల్లించలేదు. దీంతో అప్పులు ఎక్కువై బాడుగలు చెల్లించలేక హొటల్ సైతం అమ్ముకున్నాము. ఇప్పుడు ఇక్కడ చిన్న హొటలు ఏర్పాటు చేసుకుంటే ఉన్నట్లుండి ఖాళీ చేయమని చెప్పడంతో రోడ్డున పడ్డాము. కలెక్టర్ స్పందించి మమ్మల్ని ఆదుకోవాలని కోరుతున్నాను.



# రైతు సంఘం అధ్యక్షుడిని పరామర్శించిన ఎంపీ బికే



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని నల్లగొండ్రా యనపల్లికి చెందిన మండల తెలుగుదేశం పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు హరికృష్ణ యాదవ్ వైరల్ ఫీవర్‌తో బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారధి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని పరామర్శించారు. పూర్తిగా ఆరోగ్యంగా కోలుకొనే అంతవరకు విశ్రాంతి తీసుకోవాలని అవసరమైతే మెరుగైన చికిత్సల కోసం మెరుగైన వైద్యశాలలకు వెళ్లాలని సూచించారు. తాము కూడా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి ముందుంటామని తెలిపారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెద్ద కిష్టప్ప, కొత్తపల్లి నరసింహులు యాదవ్, హెచ్. రామకృష్ణ, ఎం. గుట్టే గోవిందు, అశ్వర్థ, నాగమణి, బోరు గోపాల్, జెసిపి మారుతి, గోపాల్ యాదవ్, టిడి బాబా వార్డ్ మెంబర్ రాము, మాగే చెరువు రామాంజి, ఉప్పర రామచంద్ర, మైలార్ యాదవ్, గొల్ల నరసింహులు, ఓబులేష్ యాదవ్, గుడ్డంపల్లి నరసింహులు, జి వెంకటేశులు, కిష్టప్ప, చిన్నికృష్ణప్ప, ఎస్. వెంకటేశులు, కే. శ్రీనివాసులు, ఎస్. విజయభాస్కర్, వెంకటేశులు తదితరులు ఉన్నారు.

# నేడు సోమందేపల్లిలో ప్రజా దర్బార్.. హాజరవుతున్న మంత్రి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ సిద్ధలింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందుకోసం అధికారులు హాజరు కావాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిసి సంక్షేమచేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ ఉదయం 10గంటలకు హాజరు కానున్నారు. ప్రజలు తమ ప్రతి సమస్యను అర్జిల రూపంలో మంత్రి కి సమర్పించాలని, ప్రజలకు సంబందించిన రోడ్లు, వీధి లైట్లు, డ్రయినేజి, నీటీ సమస్య, భు తగాదాలు, ఆస్తి విషయాలు తదితర సమస్యలు మంత్రికి వినతి పత్రం ద్వారా అందించాలని, ప్రజల పక్షాణా పని చేసే కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని,మీ అందరి క్షేమమే మా ధ్యేయమని, రేపు ప్రజా దర్బార్ కు అందరు హాజరు కావాలని కోరారు. చేనేత స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా చౌడేశ్వరి కళ్యాణ మండపం లో చేనేత మగ్గముల పరికరాలు మంత్రి సవితమ్మ చేతుల మీదుగా సాయంత్రం 3గంట లకు అంద జేస్తున్నట్లు తెలిపా రు. కావున చేనేతలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

# సమాజాన్ని చైతన్య పరిచిన వ్యక్తి వేమన

## - రెడ్డి సంఘం నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రజలు రచయితల, రచనల, కవితలు, కవిత్వాలు ద్వారా ప్రజలను చైతన్యపరిచిన మహోన్నత వ్యక్తి వేమనని రెడ్డి కుల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కొత్తపల్లి క్రాస్ వద్ద వేమన మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి, వేమన మహర్షి జయంతిని పురస్కరించుకొని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ప్రజలను చైతన్యపరులుగా తీర్చిదిద్దిన వాటన్నిటిపై గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా రెడ్డి కులస్తులంతా ఐకమత్యంగా ఉండాలని ఒకానొకప్పుడు రెడ్డి కులస్తులు అంటే ఆపదలో ఉన్నవారికి ఆదుకున్న వారు అని ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయాల ఒత్తిడలతో ఇబ్బందులు పడే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని అందుకోసం ఒకరికొకరు పరస్పర సహాయ సహకారాలు అందించుకొని ఐకమత్యంతో ఐక్యతను చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. అక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణరెడ్డి, శరత్ చంద్రారెడ్డి, హరీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ డీలర్ రవీందర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, ఎల్లారెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, అంజన్ రెడ్డి, మహేష్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, టేక్ లోడ రవీందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, రామ్ రెడ్డి, జగదీశ్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీయోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెస్ రామయ్య మరియు డాక్టర్ ఎంఆర్ జయరాం స్వామి ఆశీస్సులతో పట్టణంలో టిటిడి కళ్యాణమండపం నందు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన ఎమ్మెస్ రామయ్య మెడికల్ కాలేజీ హాస్పిటల్ వారి సౌకర్యంతో సుమారు 40మంది డాక్టర్లు హాజరయ్యారు. హిందూపురంలో క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 700మందికి చెక్ అప్ చేయడం జరిగింది. ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్, పిపి బాలాజీ, జనసేన నాయకులు ఆకుల ఉమేష్, సద్గురు శ్రీ యోగి నారాయణ సేవాసమితి ప్రెసిడెంట్ రవిశంకర్, రాజ్యలక్ష్మి, మోహన్, మహేష్, చంద్రమోహన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా పంపిణీ

## మృతుల కుటుంబాల సభ్యులకు చెక్కును అందజేసిన కమిషనర్ ప్రమోద్ కుమార్



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మున్సిపాలిటీలో కాంట్రాక్టు కిందపనిచేస్తున్న పారిశుద్యకార్మికులకు ప్రభుత్వం నుంచి వచ్చిన మట్టి ఖర్చులు, ఎక్స్రేషియా చెక్కులు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్కుమార్ బాదిత కుటుంబాలకు అందజేశారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గత ఆరునెలల కాలంలో వివిధ కారణాలవల్ల నలుగురు పారిశుద్యకార్మికులు మృ తిచెందారు.మృతుల కుటుంబాలకు రావాల్సిన మట్టిఖర్చులు, ఎక్స్రేషియా తదితర డబ్బులను మృతుల కుటుంబసభ్యులకుకమిషనర్ తోపాటు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సన్ అందజేశారు. దీంతో బాదిత కుటుంబసభ్యులు కమిషనర్ కు ప్రత్యేక కృ తజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్యకార్మికసంఘం నాయకులు బాబు, ముకుంద, లక్ష్మీఓబుళేశు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం కమ్యూనిటీ

# భవనాల నిర్మాణం కోసం కృషి చేస్తా



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన మహాయోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా రెడ్డి సంఘం నాయకులు నిర్వహించారు. ఆదివారం స్థానిక వేమన విగ్రహం వద్ద ఆయన జయంతి సందర్భంగా కేక్ కట్ చేయడం అందుకు ముఖ్యులుగా వైసీపీ నేత పెనుకొండ ఉషశ్రీ చరణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గొప్ప సంఘ సంస్కర్త మహా యోగి వేమన అని ఆయన జయంతి వేడుకలకు రావడం సంతోషదాయకంగా ఉందని అన్నారు. రెడ్డి సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులతో కలిసి పార్టీలకు అతీతంగా యోగి వేమన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రెడ్డి సంఘం కులస్తులు సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జై చంద్రారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మారుతి రెడ్డి, సూర్య ప్రతాప్ రెడ్డి తదితర రెడ్డి సంఘం నాయకులు ఉన్నారు.

# అధికారికంగా యోగి వేమారెడ్డి జయంతి వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** యోగివేమన తన రచయిత ద్వారా సమాజాన్ని చైతన్య పరిచిన అభ్యుదయవాది, ప్రజాకవి సంఘుసంస్కర్త శ్రీ యోగివేమన అని పలువురు కొనియాడారు. జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, రెడ్డి కులస్తులు మాజీ మండల కన్వీనర్ బిఎన్ నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి,లక్ష్మిరెడ్డి, ఒబామా, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'పది'లో మంచి ఉత్తీర్ణత సాధించాలి

**ధర్మవరం మేజర్ న్యూస్:** పదిలోమంచిఉత్తీర్ణతసాధించిపాఠశాలకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిశెట్టిపి జయచంద్రారెడ్డి సూచించారు. స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యూటీఎఫ్ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థుల కోసం రూపొందిం చే మోడల్ పేపర్లను ఆదివారం 10వతరగతి చదువుతున్న పారిశుద్యకార్మికులు, అంగన్వాడీ కార్యకర్తల, ఆయాల పిల్లలు 46 మంది విద్యార్థులందరికి మోడల్ పేపర్స్ ను పంపిణీ ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....యూటీఎఫ్మోడల్ పేపర్లను బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మన ఊరికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. యూటీఎఫ్ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడమేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకుని ప్రతిఏడాది మోడల్ పేపర్లను ప్రచురిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జేవీరమణ, యూటీఎఫ్ నాయకులు రామకృష్ణనాయక్, ఆంజనేయులు, అమరానారాయణరెడ్డి, వెంకటకిశోర్ పాల్గొన్నారు.



# గత ప్రభుత్వ పాలనలో మాలల అభివృద్ధి శూన్యం

## - ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్



మడకశిర, మేజర్ న్యూస్ : గత వైస్సార్సీపీ పాలన వలన మూడు దశాబ్దాల పాటు మాలలు వెనక్కి వెళ్లారని ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ తెలిపారు, స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రాధమ్మ రాజులు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకాన్ని జగనన్న విదేశీ విద్యా పథకంగా పేరు మార్చి బాబాసాహెబ్ ను అవమానించారని జగన్ పాలన పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీల అభ్యున్నతి కోసం ఉన్న 25 పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల కమ్యూనిటీ తాలూకా అధ్యక్షుడు పాండురంగప్ప, కార్యదర్శి సోంకుమార్,. మాల మహానాడు బిజెపి కోఆర్డినేటర్ బసవరాజు, ఉరుము కళాకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పూలకుంట మూర్తి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గడ్డం ముత్యాలప్ప,. జనసేన జిల్లా కార్యదర్శి ముత్యాలు, మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోట్ల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని టవర్ క్లాక్ వద్దనున్న డాక్టర్ ప్లస్ ఫార్మసీ నందు కదిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మార్క్ సూపర్ స్పెషాలిటీ అనంతపురం వారి సహకారంతో ఆదివారం ఉచిత మెగా గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు మదన్ కుమార్ ప్రారంభించారు. శిబిరంలో గుండె వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. సమస్యలున్న వారికి తదుపరి చికిత్స కోసం మార్క్ సూపర్ స్పెషాలిటీ అనంతపురం కు రిఫర్ చేయడం జరిగిందని డాక్టర్ ఫార్మసీ ప్లస్ ప్యారి తెలియజేశారు. మాట్లాడుతూ ఈ హెచ్ ఎస్, ఆరోగ్య శ్రీ పథకం కింద మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తామని తెలియజేశారు. ఉచిత మెగా గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ ప్లస్ ఫార్మసి ప్యారిని పలువురు వైద్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కిషోర్ కుమార్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రంజిత్, తాహిర్ వలి, అభినయ్, రాఘవ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీటీసీ అనంతరాజును సన్మానించిన మాల నాయకులు



రొళ్ల, మేజర్ న్యూస్ :ఒనికే ఓబవ్వ జయంతి వేడుకలు ఆదివారం మందలపల్లి గ్రామంలో మాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రోళ్ల జడ్పీటీసీ అనంతరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆయనకు మాల నాయకులు శాలువా కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ,వీర వనిత ఒనికే ఓబవ్వ పోరాట ప్రతిమను ఆమె ధైర్యసాహసాలను కొనియాడారు. చిత్రదుర్గ కోట సామంత రాజుల రాజ్యాన్ని శత్రు సైనికులతో పోరాడికాపాడిన వీర వనిత గా ఆమె చరిత్ర లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్ , డైరెక్టర్ కమలమ్మ, మాల తాలూకా అధ్యక్షు పాండురంగప్ప, బసవరాజు, సోము, మాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు,

# మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత వైకాపాలనలో కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు చేపట్టకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగా సుమారు రూ.7 లక్షల పంచాయతీ నిధులతో స్థానిక పాత ఊరిలో సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు టిడిపి నాయకులు తెలిపారు. దశాబ్దాలుగా స్థానిక పాత ఊరు ప్రజలు కబరస్తాన్ కు వెళ్లడానికి సరియైన రహదారి లేక పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, రాష్ట్ర మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు నాలుగో సచివాలయం నుండి ఖబరస్థాన్ వరకు 7 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, కోట్ల బాబి, నందా, నారాయణ స్వామి, అశోక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# యోగి వేమన శతకం చదవని.. తెలియని ఆంధ్రులుండరు

## - ఆయన బోధనలు అనుసరణీయం - అధికారికంగా యోగివేమన జయంతి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** నాటి సమాజంలో నెలకొన్న మూఢ నమ్మకాలు, సామాజిక రుగ్మతలు పారద్రోలడానికి, అంతరిస్తున్న మానవ సంబంధాల పైన యోగి వేమన తన పద్యాల ద్వారా పోరు సలిపి, సమ సమాజ నిర్మాణానికి పాటుపడిన సంఘ సంస్కర్త, వేదాంతి యోగివేమన అని, ఆయన శతకం చదవని, వేమన తెలియని ఆంధ్రులు ఉండరని, ఆయన బోధనలు నేటి సమాజానికి అనుసరణీ యమని ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన యోగివేమన జయంతి కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణ స్వామి, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ లు పేర్కొన్నారు. సమా జనోద్ధరణకు, సంఘ సంస్కారానికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమంగా ఆయన జయంతిని



అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ప్రస్తుత సమాజంలో నానాటికీ క్షీణిస్తు న్న మానవ సంబంధాలపై నాడే పద్యాల ద్వారా పోరుసలిపారన్నారు. వృద్ధులైన తల్లిదండ్రుల బాధ్యత మరిచిన బిడ్డలను ఉద్దేశిస్తూ తల్లిదండ్రులపై పైన దయలేని పుత్రుడు పుట్టిన ఏమి గిట్టిన ఏమి అని తన పద్యాల ద్వారా ప్రకటించారన్నారు. ఉప్పు కప్పురంబు ఒక్క పోలిక ఉండు అన్న పద్యంలో సమాజంలో నెలకొన్న పరిస్థితు లను వివరించారన్నారు. చేతకాని వాడు బడాయి పోతాడంటూ అల్పుడెపుడు పలుకు ఆడంబరముగా అంటూ విశదీకరించారన్నారు. భోగి గా ఉన్న వేమన యోగి గా, సంఘసంస్కర్తగా పాటు పడ్డారన్నారు, యోగివేమన ఈ ప్రాంత వాసి కావడం మనం చేసుకున్న అదృష్టం అన్నారు. ఆయన పట్ల మనకున్న గౌరవాన్ని నిరూపించుకుంటూ మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి వద్ద నిర్మించిన రిజర్వాయర్కు యోగి వేమన రిజర్వాయర్ అంటూ నామకరణం చేసి ఆయన పట్ల మనకున్న గౌరవాన్ని చాటుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు, టిడిపి నాయకులు నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మురడిలో ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

## - మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ





**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని మురడి పంచాయతీలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం తెదేపా నాయకుడు , ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ ఏర్పాటు చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకట రమణ ప్రారంభించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం గొప్ప ఆనందదాయక విషయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు ఉండడంతో, కనీస అవసరాలు అయినా కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్య శిబిరం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ మాట్లాడుతూ దాదాపు 500 మంది దాకా మెగా వైద్య శిబిరంలో చికిత్సలు చేయించుకున్నారని, గుండె, వ్యాధులు, ఈసీ , షుగర్, తదితర జబ్బులకు ఉచితంగా ట్రీట్మెంట్ చేయడం, జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు శ్రీ చక్ర హాస్పటల్ వారు, వైద్యులు, సిబ్బంది, సర్పంచ్ గంగప్ప, మాజీ ఎంపీటీసీ పరంధామయ్య, నాయకులు నాగయ్య, చన్న వీర, పరమేశ్వర పాల్గొన్నారు.

# రాష్ట్ర సేవిక సమితి విభాగ్ ఆధ్వర్యంలో పుర వీధుల్లో సంచలన్ రూట్ మార్చ్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర సేవిక సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని 150 మంది సేవికలతో హిందూపురం పురవీధుల లో సంచలన్ రూట్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యేష్ఠ సేవిక సిద్ధ గంగమ్మ రాజేశ్వరి హాజరయ్యారు. ప్రాంత సహకారవాహిక ఉజ్వల ప్రారంభోత్సవం చేస్తూ ప్రతి మహిళ దేశభక్తి కలిగి ఉండాలి. దీని ద్వారానే భారతదేశ మరల పరమ వైభవ స్థితికి చేరుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యవాహిక గౌరమ్మ భౌతిక్ ప్రముఖ్ సుధా స్రవంతి , సేవికా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ



తాడిమర్రి ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో సోమవారం నాడు నిర్వహించే ముస్లింల ఇస్తమా కార్యక్రమమునకు ఆదివారం డీఎస్పీ విజయ్ కుమార్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్తమా ప్రోగ్రామ్ నందు డ్రోన్ కెమెరాలతో పటిష్ట నిఘా ఏర్పాటు చేయడమైనదని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బందోబస్తు పూర్తిగా ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా ఆయన తన సిబ్బందితో బందోబస్తు ఏ విధంగా ఏర్పాటు చేయాలి , నిర్వహించాలి ఎవరెవరు ఎక్కడెక్కడ తమ విధులు వారికి ఇబ్బంది లేకుండా నిర్వహించాలని ఆయన తన సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు .ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీధర్ ,శ్యామ్ రావు, శివరాముడు, ప్రభాకర్, ఎస్సైలు కృష్ణవేణి ,సోమశేఖర్, రాజశేఖర్, శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు

## - రెడ్డి జేఏసీ నాయకులు భారీ బైక్ ర్యాలీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో విశ్వ కవి శ్రీ యోగి వేమన జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండీ సడ్లపల్లి వేమారెడ్డి సర్కిల్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో రెడ్డి జేఏసీ నాయకులు పాల్గొన్నారు. యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయనను స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ నాయకులు, ప్రబోధానంద స్వామి శిష్యులు బృందం, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకవి యోగి వేమన జయంతి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో విశ్వ కవి శ్రీ యోగి వేమన జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండీ సడ్లపల్లి ఆటోనగర్ క్రాస్ విశ్వకవి శ్రీ యోగి వేమన విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీలో వైసీపీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి, ఆయన వేమన సర్కిల్ వద్ద ఉన్న యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యోగి వేమన పద్యాలు గురించి, సమాజం కోసం చేసిన మంచిని గురించి స్మరించుకున్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవస్థలపై తిరుగుబాటు చేసిన మహనీయుడు.. యోగివేమన

## – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** మానవుని హీన స్థితికి కారణమైన వ్యవస్థలపై తిరుగుబాటు చేసిన మహనీయుడు ప్రజాకవి యోగి వేమన అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. యోగి వేమన జయంతిని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివార జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగి వేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి, జిల్లా టూరిజం ప్రతినిధి ప్రతాప్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు జాతిని, తెలుగువారి కీర్తిని దశదిశలా తీసుకెళ్లిన మహాకవి యోగి వేమన అని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను తన పద్య రూపంలో రచించి ప్రజా కవిగా గుర్తింపబడ్డారన్నారు. ముఖ్యంగా "విశ్వదాభిరామ వినురవేమ" అనే మాట వినని తెలుగువారు ఉండరని, ఒక్క వేమన పద్యం కూడా రాని తెలుగు వారు ఉండరని లోకోక్తి ఉందని తెలిపారు. వేమన కవి రచించిన పద్యాలకు ఉన్న ప్రజాదరణ మాటల్లో చెప్పలేమన్నారు. ప్రజాకవి వేమన పద్యాల తెలుగు సాహిత్యం 17 శతాబ్దంలో రచించబడినప్పటికిని నేటి సామాన్య ప్రజానీకం నోటి వెంట పద్యాలు పలకరించిన ఘనుడు మన యోగి వేమన కవి అని అభివర్ణించారు. తెలుగుగడ్డపై 1367 జనవరి 14 న గుంటూరు జిల్లా కొండవీడు లో జన్మించి శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజక వర్గం లోని కటారుపల్లిలో యోగివేమన జీవ సమాధి అయినట్లు తెలిపారు. యోగి వేమన జీవ సమాధి కాలము నుండి ప్రస్తుతం వరకు కూడా ఆ ప్రాంత ప్రజలు సమాధి వద్ద అఖండ జ్యోతిని వెలిగించడం జరుగుతున్నదని తెలిపారు. వేమన పద్యాలు లోక నీతులు,సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణం. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాలలో పద్యాలన్నీ ఆట వెలది చందంలోనే చెప్పాడు. వేమన పద్యాల సందేశాలను నేటి యువతతో పాటు భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు, కలెక్టరేట్లోని అన్ని సెక్షన్ విభాగాల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉండటమే నా కర్తవ్యం : ఎంపీ బీకే



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జెండా మోసి పార్టీకి అండదండలుగా సహాయ సహకారాలు అందించి తమకు ఇంతటి గౌరవానికి కారణమైన కార్యకర్తలే అని వారికి అండగా నిలవడమే నా కర్తవమని హిందూపురం పార్లమెంట్ బికే పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సప్తగిరి కాలనీలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఆకుల రమన ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగ రెండు వారాల క్రితం ఆకుల రమణా కుమారులైన హేమంత్, అనిల్ పై జరిగిన నూని దాడి గురించి అడిగి తెలుసుకున్నారు. దాడికి గల ముఖ్య కారణం ఏంటని ఆరా తీశారు. ఈ సందర్భంగ ఎంపి పార్థసారథి మాట్లాడుతు తెదేపా కోసం కష్ట పడిన ప్రతి కార్యకర్త బాగూండాలని, తేదేపా జెండా మోసిన ప్రతి వీరుడికి అండగ నేను ఉంటానని, మన ప్రభుత్వం వచ్చాక కూడా తేదేపా కార్యకర్త కష్టాల్లో, బాధల్లో ఉన్నాడంటే అది బాధాకరం అని, ఏ క్షణమైన, ఏ అవసరమైన జెండా మోసిన ప్రతి కార్యకర్తకు కొండంత అండగ నేనుంటా అని హమీ ఇచ్చారు. ఇందులో భాగంగ సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి హరిదాస్ బికే పార్థసారథిని శాలువాతో సన్మానించి, బోకే అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాద్యక్షులు ఆకుల రమణ, సిసి హరి దాస్ టిడి బాబా, బోర్ గోపాల్, జేసిబి మారూతి, గోపాల్ యాదవ్, అశ్వర్థనారాయణ, రంగన గోపాల్, గట్టా మహేంద్ర, గోపాల్, నాగమణి, లవ్లీ సతీష్, మైలారి యాదవ్, వడ్డి శివప్ప, నరసింహులు, సురేంద్ర, ఓబులేసు, మన్సూర్, చంద్రా, రాజేష్, గంగాధర్ తదితరులూ పాల్గోన్నారు.

# పురుషుల డబుల్స్ విన్నర్స్ రోమీ రాజ్దీప్ జట్టు

## – అనంతలో అట్టహాసంగా జిల్లాస్థాయి సీనియర్ షటిల్ పోటీలు

## – స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీ 2 లో నిర్వహణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : నగరంలోని మారుతీ నగర్ వద్ద స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీ 2 లో ఆదివారం ఉదయం జిల్లా స్థాయి పురుషుల బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన టోర్నీలో పురుషుల డబుల్స్ విభాగంలో విజేతలుగా రోమి రాజ్దీప్ జట్టు నిలిచింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ టోర్నీని నిర్వహించారు. టోర్నీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహార్ హెూం ఫుడ్స్ అధినేత నవీన్, సాఫ్రాన్ శానిటరీ, రిధి హాస్పిటల్స్ (స్కిన్), స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీ అధినేత శ్రీనివాసన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను నిర్వహించడం గర్వకారణమని కొని ఆడారు. ప్రతి ఒక్కరు ఇలాంటి టోర్నీలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలో భాగస్వామ్యం కావాలన్నారు. నిత్యం ఒత్తిడితో ఉండే ఉద్యోగులు, సిబ్బంది ఇలాంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ టోర్నీలో పురుషుల విభాగంలో రన్నర్ ఆఫ్ గా సంజయ్ ఉదయ్ నిలిచారు. 35 ఏళ్ల పైబడి విభాగంలో తొలి స్థానాన్ని మల్లీ, శాష లు దక్కించుకున్నారు. ద్వితీయ స్థానంలో రామాంజనేయులు సీనా జట్టు నిలిచింది. 45 ఏళ్ల పైబడి విభాగంలో విజేతలుగా రామాంజనేయులు చిన్న జట్టు నిలిచింది. ద్వితీయ స్థానంలో లక్ష్మీనారాయణ ప్రభాకర్ జట్టు నిలిచింది. ఈ సందర్భంగా టోర్నీ లో గెలుపొందిన వారికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు బహుమతులను అందజేశారు.

# గోశాలకు శంకుస్థాపన



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం దేమకైతే పల్లి పంచాయతీ పరిధిలోని యజ్ఞ శెట్టిపల్లి గ్రామ సమీపంలో ఆదివారం గోషాలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దక్షిణామ్నాయ శృంగేరి పీఠాధీశ్వరులు జగద్గురు శంకరాచార్య అనంత శ్రీ విభూషిత శ్రీశ్రీ భారతీ తీర్థ మహాసన్నిధానం వారు, తత్కరకమలసంజాతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ విదు శేఖర భారతీ సన్నిధానం మహా స్వామి వారు చిలమత్తూరు మండలం యజ్ఞశెట్టిపల్లి గ్రామానికి శ్రీ శ్రీ విదు శేఖర భారతి మహా స్వామి గోశాల" శంకుస్థాపన కార్యక్రమాన్ని తమ అమృత హస్తములతో నిర్వహించారు. ముంబై శృంగేరి శంకర మఠం ప్రధాన అర్చకులు అయినటువంటి మన యజ్ఞిశెట్టిపల్లి వాస్తవ్యులు నిఖిల్ శర్మ, తేజేష్ శర్మ యాజ్ఞిశెట్టిపల్లి వంశీకులు గ్రామస్థులు చిలమత్తూరు బ్రాహ్మణ సేవా సంఘం వారు పాల్గొన్నారు.




జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్

ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116




# వేమన విజ్ఞానం వెలుగులోకి రావాలి..

## – వేమన జయంతి సభలో మాజీ వైస్ ఛాన్సలర్ హుసేన్ రెడ్డి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వేమన పద్యాలలోని నైతిక మానవతా విలువలతో పాటు ఆనాటి విజ్ఞాన అంశాలు కూడా వెలుగులోకి రావాలని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, రసాయన శాస్త్ర ఆచార్యులు హుసేన్ రెడ్డి పేర్కొన్నారు. వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక యస్.యస్.బి.యన్ కళాశాల ప్రాంగణంలో వేమన జయంతి సందర్భంగా పౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన హుసేన్ రెడ్డి పాల్గొని వేమన మార్గం భావితరాలకు స్ఫూర్తి దాయకమని, సమాజ పురోగతికి శాస్త్రీయ ఆలోచనలకు వేమన తాత్వకత ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేమన చిత్రపటానికి పూలమాల సమర్పించారు. వేమన పౌండేషన్ కార్యక్రమాల నివేదికను కార్యదర్శి డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి వివరించారు. వేమన భావాజాలం సమాజంలోనికి తీసుకెళ్లడానికి ఈ సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విశ్రాంత ఆచార్యులు బయారెడ్డి, రవీంద్రారెడ్డి, సామాజిక నాయకులు కె.వి రమణ, విశ్రాంత ఉద్యోగులు మనోహర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, కవి టివి రెడ్డి, పౌండేషన్ సభ్యులు లోకన్న, కృష్ణారెడ్డి, నాగశేషారెడ్డి, పరంధామరెడ్డి పాల్గొని ప్రసంగించారు.

# పోగొట్టుకున్న డబ్బులను అందజేసిన పోలీసులు



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : ప్రశాంతి నిలయం లోని రామాలయం గేటు సమీపంలో ఓ మహిళ రూ.3000 ల నగదును పోగొట్టుకుంది. ఆ నగదును తిరిగి పోలీసులు మహిళలకు అప్పజెప్పారు. అనంతపురం నివాసి మాలతి రుద్రంపేట ప్రశాంతి నిలయం చూడ్డానికి రావడం జరిగిందని, రామాలయం గేటు వద్ద తన పర్సును పోగొట్టుకోగా అందులో రూ.3000ల నగదు ఉంది. విషయం తెలుసుకున్న సెక్యూరిటీ వింగ్ పోలీస్ సిబ్బంది ఆమెకు అప్పగించారు.

## మాజీ సొసైటీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డికి మాతృవియోగం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ సింగల్ విండో మాజీ అధ్యక్షుడు, వైకాపా సీనియర్ నాయకులు సానే ప్రభాకర్ రెడ్డి తల్లి సానే లక్ష్మీదేవి శనివారం మృతి చెందారు. సమాచారం అందుకున్న వైకాపా మండల కన్వీనర్ సివి నారాయణ రెడ్డి, వైకాపా జిల్లా సెక్రెటరీ భాస్కర్, జొన్నల కొత్తపల్లి రామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## కేంద్ర హోం మంత్రి దిష్టిబొమ్మ దహనం



కదిరి, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అవమానించారని, ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు వామపక్ష పార్టీల నాయకులు దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటనను వ్యతిరేకిస్తూ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. విశాఖ ఉక్కుకే 11440 కోట్లు ప్యాకేజీ ఇచ్చామని చెప్పిన ప్రభుత్వం ప్రైవేటీకరణను ఎత్తివేస్తున్నామని ఒక ప్రకటన కూడా చేయకుండా రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిందని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ నిర్వహించాలి, విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత ఇనుప గనులు, బొగ్గు గనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, బాబ్జాన్, ముస్తాక్, సిపిఐ నాయకులు లియాకత్, పవన్ కుమార్, మధు నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లవారిపల్లెలో పరిటాల శ్రీరామ్



తాడిమరి .మేజర్ న్యూస్ : మండలంలో చిల్లవారిపల్లె గ్రామంలో తెదేపా ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదివారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మహిళలు పరిటాల శ్రీరామ్ నకు బొట్టుపెట్టి హారతులు ఇచ్చి బంతిపూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు శివశంకర్ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీలు సమస్యలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరాలు అడిగి ప్రజలతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ కూచి రాము మండల నాయకులు తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ ముక్తియార్ బాషా జన్మదిన వేడుకలు



తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్లిరెడ్డిపల్లి పంచాయతీ పెద్దపల్లి వాసి, సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ మెంబర్ డాక్టర్ ముక్తియార్ బాషా తన నివాసంలో శనివారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. గ్రామస్తుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు దుశ్శాలువలు, పూలమాలలతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మండలంలో ఉన్నత విద్య చదువుతున్న పేద విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, ఫీజులు అవసరమగు సహాయ సహకారాలు అందించడంతోపాటు మా గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి సహాయం అందిస్తున్నారన్నారు. ఇలాంటి వ్యక్తి మా గ్రామంలో జన్మించినందుకు గర్వంగా ఉందన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపువాలన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నాయక్, హరినాయక్, చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివరాం, బ్రహ్మానందరెడ్డి, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

# 100మంది పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతుల మీదుగా కుట్టు మిషన్ల పంపిణీ
- రోటరీ క్లబ్ సేవలను ప్రశంసించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి కూడా సహకారం అందించాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** పేద మహిళలు ఉపాధి పొందుతూ... ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ అనంతపురం కమిటీ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ప్రెసిడెంట్ బాలకోటిరెడ్డి హాజరయ్యారు. ఆదివారం ఉదయం అనంతపురం క్లబ్ ఆవరణంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతుల మీదుగా వందమందికి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.
మహిళలకు కుటుంబ సభ్యులు అడిగి వారి ఆర్థిక పరిస్థితి కుటుంబ విషయా లను అడిగి తెలుసుకున్నారు. రోటరీ క్లబ్ అందిస్తున్న సహకారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు ఎన్నో కుటుంబాలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు, పోలియో నిర్మూలనకు ఆ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కుల, మత బేధం లేకుండా ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో రోటరీ క్లబ్ సభ్యులు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.
పేద మహిళలకు ఆర్థిక సాయం మాత్రమే కాకుండా వారు ఉపాధి పొందే విధంగా అనేక కార్యక్రమాల చేపడుతున్నారన్నారు. అయితే రోటరీ క్లబ్ సేవలు అనంతపురం జిల్లా సర్వజనాస్పత్రి వంటి చోట్ల కూడా ఉంటే చాలా బాగుంటుందని ఆయన అభిప్రాయప డ్డారు. రోటరీ క్లబ్ సంస్థ ఆ దిశగా ఆలోచించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అనంతపురం అధ్యక్షుడు భవాని రవికుమార్, సెక్రటరీ జిల్లా హర్ష, సభ్యులు మేడా అరవింద్, తస్కిన్ కౌర్, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో మార్పులు చేసే పని ప్రభుత్వానిది కాదు

- ఏఐడీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి మహేష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధంగా ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థలో మార్పులు చేయడానికి కొన్ని ప్రతిపాదనలు తయారు చేయడాన్ని ఏఐడీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి ఇ. మహేష్ తీవ్రంగా వ్యతిరేకించారు. విద్యావ్యవస్థలో మార్పులు చేయవలసిన పని ప్రభుత్వానిది కాదు. ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యావేత్తలు, మేధావులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాలతో చర్చల ద్వారా అభిప్రాయాలను సేకరించి విద్యా వ్యవస్థలో మార్పులు చేయాలి. ఈ ప్రజాస్వామ్య సూత్రానికి విరుద్ధంగా ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో రూపొందిన ఇంటర్ బోర్డు సిలబస్ ను తొలగిస్తూ దాని స్థానంలో సీబీఎస్ఇ సిలబస్‌ను ప్రవేశ పెట్టాలనే ప్రతిపాదన సముచితం కాదు. అలాగే మాతృ భాష మాధ్యమంలో విద్యా బోధనను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, ఒకవైపు తెలుగు భాషను రెండవ భాషగా చెబుతూ మరోవైపు రెండవ భాషగా ఏ సబ్జెక్టునైనా ఎంచుకోవచ్చునని చెప్పడం అంటే తెలుగు భాష అధ్యయనాన్ని తొలగించడమే అవుతుంది. కార్పొరేట్ విద్యాసంస్థలకు సంబంధించిన నారాయణ కళాశాల ప్రిన్సిపాల్స్ తో ఇంటర్ బోర్డులో చేర్చి, చర్చించి, వారు సూచించిన ప్రతిపాదనలకు అనుగుణంగా మొత్తం ఇంటర్ విద్యా వ్యవస్థనే మార్చడానికి నేడు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఈ ప్రతిపాదనలపై చాలా మోసపూరితంగా ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటామని చెప్పడం జరుగుతోంది. ఈ మార్పులు కార్పోరేట్ విద్యాసంస్థల పూర్తిస్థాయి వ్యాపారానికి, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి పనికొచ్చేవిగా ఉన్నాయి. ఇంటర్మీడియట్ విద్య అంటే కేవలం ఇంజనీరింగ్, మెడిసిన్ ప్రవేశ పరీక్షల కోచింగ్ కాదు. ఇంటర్ విద్యలో విజ్ఞాన శాస్త్రాలు, సామాజిక శాస్త్రాల యొక్క మౌలిక అంశాల అవగాహనను అందించాలి. మానవ విలువలను పెంపొందించే భాషల అధ్యయనాన్ని ప్రోత్సహించాలి. ప్రశ్నాపత్రంలో కూడా ఆబ్జెక్టివ్ టైప్ ఇవ్వడం అంటే కేవలం బట్టీపట్టిన కొంత సమాచారాన్ని పరీక్షల్లో సమాధానాలు గుర్తిస్తూ ర్యాంకులు, సీట్లు తెచ్చుకునే విధంగా విద్యను నాశనం చేయడం అవుతుంది. కాబట్టి ఇంటర్ విద్యలో నేడు తీసుకొచ్చిన ఈ సంస్కరణలను మేధావులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలని ఆల్ ఇండియా డెమొక్రాటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ విజ్ఞప్తి చేస్తుంది. ప్రజాస్వామ్య పద్ధతిలో సమగ్రమైన విధానాలు రూపొందించాలని ఆల్ ఇండియా డెమొక్రాటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్ చేస్తోంది.

# ఘనంగా శ్రీ యోగి వేమన జయంతి మహోత్సవ ర్యాలీ

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో త్రైత సిద్ధాంత ప్రబోధా నంద యోగేశ్వర స్వాముల శిష్య బృందం, రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ ప్రజా కవి యోగివేమన జయంతి మహోత్సవ భారీర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రబోధానంద యోగేశ్వర స్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో శ్రీ ప్రజా కవి యోగివేమన చిత్ర పటానికి వివిధ రకాల పూలంకరణ గావించి ఎంతో ఆనందోత్సవాల నడుమ యోగి వేమన భజన సంకీర్తనలతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.ఎంతోభక్తి శ్రద్ధలతో మేళ తాళాలతో స్వామి వారి ని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ముద్దిరెడ్డిపల్లి నుండి మేలాపురం,తెలుగు తల్లి విగ్రహ సర్కిల్,గుర్నాథ్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, గాంధీ సర్కిల్, మెయిన్ బజార్,చిన్న మార్కెట్ సర్కిల్ మీదుగా బసవనపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రబోధానంద యోగేశ్వర స్వామి శిష్యులు మాట్లాడుతూ గుంటూరు జిల్లా కొండ వీడు గ్రామంలో ఓ పుణ్య దంపతులకు శ్రీ యోగి వేమన జన్మించి శ్రీ సత్య సాయి జిల్లా కటార పల్లి గ్రామంలో జీవ సమాధి కావడం జరిగిందని అయితే ఆయన రచించిన కవిత్వం సాహిత్యం పద్యాల రూపంలో మానవుని సన్మార్గానికి ఎంతగానో దోహద పడిందన్నారు. మానవుని హీన స్థితికి కారణమైన వ్యవస్థలపై తిరుగుబాటు చేసి మానవున్ని మేల్కొల్పడం జరిగిందన్నారు. తెలుగు జాతిని, తెలుగు వారి కీర్తిని దశ దిశల



తీసుకెళ్లిన మహనీయుడు యోగి వేమనకే దక్కిందన్నారు.ప్రజల జీవన ప్రమాణాలను తన పద్య రూపంలో రసించి సమాజాన్ని చైతన్యపరిచి ప్రజా కవిగా గుర్తింపు పొందాడన్నారు. శ్రీ ప్రజాకవియోగివేమన ఆశయానికి అనుగుణంగా ప్రబోధానంద యోగేశ్వర్ స్వామి వారు సమాజం కోసంఎంతగానో కృషి చేశారని చెప్పారు.అనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు. ఈ కార్యక్రమం లో హిందూపురం నియోజకవర్గం రెడ్డి సంఘం జేఏసీ నాయకుల, రెడ్డి కులానికి చెందిన నాయకులు, కులస్తులు పాల్గొన్నారు .



## అనర్హులకు జగనన్న కాలనీలో ఇంటి పట్టాలు

**– జిల్లా కలెక్టర్ విజిలెన్స్ కమిటీ ఆధ్వర్యంలో విచారణ జరిపించాలి**

**– సిపిఎం మండల కమిటీ డిమాండ్**

కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో జిల్లా కలెక్టర్ విజిలెన్స్ కమిటీ ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ కూడేరు మండల కేంద్రంలో జగనన్న కాలనీలో అనర్హులకు పట్టాలిచ్చారని ఇచ్చిన పట్టాలను లక్షల రూపాయలు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని మండలంలో ప్రచారం జోరుగా సాగుతుందని దీని మీద స్వయానా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ జరిపించి పేదలకు న్యాయం చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. స్థానికంగా పేదలు ఇల్లు లేనటువంటి వారు బాడుగ ఇండ్లలో బాడుగలు చెల్లించు కునే పరిస్థితి లేక ఇంటి స్థలం కోసం ఇంటి కోసం అనేక సార్లు రెవెన్యూ అధికారులకు అర్జీలు ఇచ్చుకున్నప్పటికీ నిజమైన పేదలకు ఇంటి పట్టాలు గాని ఇంటి స్థలాలు గాని ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తూ ఆఫీసుల చుట్టూ తిప్పుకున్నారే తప్ప పేదలకు న్యాయం చేయలేదన్నారు. కానీ ఇండ్లు ఉన్నవారికి అనర్హులకు పట్టాలిచ్చినట్లు లక్షల రూపాయలు సొమ్ము చేసుకున్నట్లు మండల కేంద్రంలో జోరుగా ప్రచారం జరుగుతుందన్నారు. దీని మీద స్వయానా జిల్లా కలెక్టర్ విచారణ జరిపించి జగనన్న కాలనీలో నిజమైన పేదలకు ఇంటి స్థలం లేనటువంటి వారిని గుర్తించి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అందులో పేదలకు పట్టాలిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలో 160 మందికి పైగా ఇల్లు సాంక్షన్ చేస్తే నేటికీ పూర్తి కాలేదన్నారు. తక్షణమే కూడేరు మండల కేంద్రంలో ఇల్లు లేనటువంటి పేదలను గుర్తించి ఇల్లు లేని ప్రతి ఒక్కరికి మూడు సెంట్లా స్థలం పట్టాయిచ్చి ప్రభుత్వమే పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలో అనర్హులు పట్టా తీసుకొని లక్షల రూపాయలు సొమ్ము చేసుకున్న వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే ప్రభుత్వం హ్యాండ్ వారు చేసుకుని పేదలకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కరీం సాబ్, మండల నాయకులు సి మల్లికార్జున, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## వేలాదిగా తరలివచ్చి.. ఎస్సీ వర్గీకరణ ఆవశ్యతను ఏక సభ్య కమిషన్‌కు వివరిద్దాం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ నేడు అనంతపురం జిల్లాకు రానున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామం నుండి మాదిగలు, మేధావులు , ఉద్యోగులు వేలాదిగా తరలివచ్చి వినతి పత్రాలు అందజేయడానికి తరలిరావాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రతి మాదిగ పల్లె నుండి మాదిగలు తప్పేట్లతో సోమవారం ఉదయం 10 గంటలకు నగరంలోని జిల్లా పరిషత్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి చేరుకోవాలని, అక్కడ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం ర్యాలీగా తప్పెట్లు కొట్టుకుంటూ వెళ్లి కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజు రంజన్ మిశ్రా కు వినతి పత్రాలు అందజేసి ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను, పరిస్థితులను వివరిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ విస్తృత కార్యవర్గ సమావేశం..

**– వెబ్సైట్ ద్వారా లైఫ్ మెంబర్షిప్ – పలువురు సీనియర్ వైద్యులకు ఘన సన్మానం**

**– ఆయుష్ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేద్దాం.. – రామ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య**






**అనంతపురం మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ రాయలసీమ జోన్ విభాగం ఆదిత్య ఆయుర్వేద గ్రామ్ లో రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాయలసీమ జిల్లాల రామా జిల్లా స్థాయి కార్యవర్గ సభ్యులు, బాడీ మెంబర్స్ హాజర య్యారు. ఆయుష్ మెడికల్ అసోసియేషన్ వెబ్సైట్ ని లాంచనంగా విడుదల చేయడం జరిగినది. రామఆయుష్ డాట్ ఓఆర్జి వెబ్సైట్ ద్వారా ఆయుష్ వైద్యులందరూ మెంబర్షిప్ ను పొందవచ్చని, ఇతరత్రా సమాచారాన్ని తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారతదేశ రాష్ట్రాల ఇన్చార్జిగా డాక్టర్ వీరబోయిన నాగేశ్వరరావు ని ఎన్నుకున్నారు. రామ ఆంధ్ర ప్రదేశ్ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ జి మాధవ రెడ్డి ని ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండారు నాగేశ్వరావు తెలియజేశారు. రామ – డి ఐ జెడ్ బి ఐ ల ఉమ్మడి సహాకారం తో ఆయుష్ వైద్యుల వైద్య సేవలను ప్రజలకు అందు బాటులో ఉంచుతామని రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డాక్టర్ పోగుల కుమారయ్య తెలియజేశారు. కొత్తగా చాలామంది లైఫ్ మెంబర్షిప్ తీసుకోవడం జరిగిందని రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రవికుమార్ తెలియజేశారు. ఆయుష్ సిస్టంలోని సీనియర్ డాక్టర్స్ డాక్టర్ మల్లి కార్జున్ రెడ్డి, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి.. ఆయుష్ వైద్య విధానాలను.. వాటి విశిష్టత గురించి విపులంగా వివరించారు. కార్యక్రమానికి వచ్చిన విశిష్ట అతిథులను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో స్టేట్ బాడీ సభ్యులు డాక్టర్ భూమా బాల నరసింహారెడ్డి, డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, డాక్టర్ రామ్ కుమార్. డాక్టర్ కబీర్. డాక్టర్ పి.వి రమేష్, డాక్టర్ చక్రధర్ రావు, డాక్టర్ విశ్వనాధ్ రెడ్డి, డాక్టర్ స్వాతి, డాక్టర్ లోకేశ్వరి, డాక్టర్ రాగ సులోచన, డాక్టర్ శాంతి ప్రియ, డాక్టర్. స్వాతి, డాక్టర్ శంకర్ మహదేవన్, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ మాలిక్, డాక్టర్ రఘుపాల్ రెడ్డి, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ మల్లికార్జున గౌడ్ తదితరులు ప్రసంగించారు.. స్టూడెంట్స్ విభాగానికి చెందిన. డాక్టర్ వనిత. వంశీకృష్ణ లు పాల్గొన్నారు. సమావేశం చివరిలో ఆయుష్ డాక్టర్స్ చేత ఐక్యతగా ఉంటామని డాక్టర్ పోగుల కుమారయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి వందన సమర్పణ జి రవికుమార్ గా చేశారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

**– సిపిఐ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : భారత పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తక్షణం తన పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉరవకొండలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బ్యాళ్ల ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును అనేకసార్లు సంబోధించాల్సిన అవసరం లేదని, దానికి బదులు దేవుడిని తలుచుకుంటే స్వర్గం ప్రాప్తి లభిస్తుందని కించపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా ను దేశం క్షమించదని అన్నారు. ఆర్ఎస్ఎస్ మతోన్మాదశక్తి దేశంలో బీజేపీని నడిపిస్తుందని, రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందని వారు దుయ్యబట్టారు. దేశంలో బడుగు, బలహీన వర్గాలు ఆరాదించే దైవం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, అట్లాంటి భారత రాజ్యాంగ నిర్మాతను అవమానించడం దారుణమైన చర్యని అన్నారు. అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, కనేకల్ కార్యదర్శి గౌస్, పార్టీ సీనియర్ నాయకులు పురిడి తిప్పయ్య, గన్నే మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బాస్, కుడాల రమేష్, వీరితోపాటు తోపుడు బండ్లు కార్మిక సంఘం నాయకులు చెన్నా రాయుడు, గంగాధర్, కూరగాయల వ్యాపార సంఘం నాయకులు అయ్యప్ప రెడ్డి, శాంతి మహిళలు పాల్గొన్నారు.